## క్లుప్తంగా

### నూతన కార్యవర్గం ఎన్నిక

చెన్నారావుపేట : మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బుర్రి యాదగిరి, ఉపాధ్యక్షుడిగా లింగాల సంతోష్, కార్యదర్శిగా గుగులోత్ సురేష్, గౌరవ అధ్యక్షులుగా బుడిగే దశరథం, ఎండీ రహమాన్, సలహాదారులుగా లింగాల సూరయ్య, రాకం దేవేందర్, ఎండీ జాన్మియా, సభ్యులుగా అంబాల క్రాంతికుమార్, తాటికొండ కోటి, కందికొండ రవి, కమల్‌గౌడ్, సంపత్‌లను ఎన్నుకున్నారు.

### సౌకర్యాలు కల్పించాలి



నర్సంపేట : పట్టణంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు, సైడ్ కాల్వలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని కాళోజీనగర్‌లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికైనా వెనుకబడిన ఏరియాలలో కావాల్సిన మౌలిక సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### హనుమాన్ శోభాయాత్ర



నల్లబెల్లి : మండల కేంద్రంలో హనుమాన్ శోభాయాత్రను దీక్షాపరులు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సీతారామంజనేయ, హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కొత్తపల్లి రాంనర్సయ్య, హనుమన్‌మాలదారులు తడుక వినయ్, మేకల నరేష్, పిట్టల ప్రవీణ్, కిరణ్, రాజు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో గల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవ పూజలు బుధవారం కొనసాగాయి. వేదమంత్రాల నడుమ స్వామివారి కల్యాణ వేడుకలను వైభవంగా చేపట్టారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకటనర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ బిక్క లింగమ్మ,మురళీ, పూజారి వేణు, నాయకులు వీరమనేని సాగర్‌రావు, మోడెం ఎల్లగౌడ్, కొండ్ల మధు, నర్సయ్య పాల్గొన్నారు.

### బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే పెద్ది



దుగ్గొండి : మండలంలోని కేశవాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 17వ బ్రహ్మోత్సవ వేడుకలు నాలుగు రోజులుగా వైభవంగా సాగుతున్నాయి. కాగా బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్త కంది జితేందర్‌రెడ్డి-సరళ దంపతులు, జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, కాట్ల భద్రయ్య, సుకినె రాజేశ్వర్‌రావు, రేవూరి నారాయణరెడ్డి, మామునూరి సుమన్, కంది సురేందర్‌రెడ్డి, అశోక్, ఈట కిరణ్‌కుమార్, బొంత సాయికుమార్, దేశికన్‌చార్యులు, లక్ష్మీనర్సింహచార్యులు పాల్గొన్నారు.

### పరామర్శ

ఖానాపురం : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు తల్లి ఆగమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. కాగా బాధిత కుటుంబాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క బుధవారం పరామర్శించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రాయపర్తి : మండలంలోని దుబ్బతండాకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త దేదావత్ రాంచందర్ తల్లి దేదావత్ మారోణి, మండలకేంద్రానికి చెందిన కత్తుల గట్టమ్మ మృతిచెందగా బుధవారం జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాంచనపల్లి వనజారాణి, ఎంపీటీసీ ఐత రాంచందర్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, దేదావత్ వెంకన్న, మార్కెట్ డైరెక్టర్లు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎండీ ఉస్మాన్, కుందూరు యాదగిరిరెడ్డి, బద్దం రంగారెడ్డి, జగన్, ముద్రబోయిన సుధాకర్, రాము, కుంట ప్రభాకర్, పోగులకొండ వేణు, ఎండీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ‘పది’లో ప్రభుత్వ పాఠశాలల హవా



రమాకాంత్ 10/10 జీపీఏ, విఘ్నేష్‌అర్జున్ (9.5 జీపీఏ), కోమటి తేజస్వి (9.5 జీపీఏ), సంగని అక్షయ (9.8), సిరం వర్షశ్రీ (9.7), కాసాని గణేష్ (9.7), ఎం.అశ్విత (9.7), భరణి, (9.7 జీపీఏ), సుస్మిత (9.7), నవనీత 9.7, శివగణేశ్ (8.7), శిరీష (9.7)



నవ్యశ్రీ (9.7), తేజస్విని (9.5), టి.ప్రణీత (9.5), హాసిని (9.5 ), టి.దివ్య (9.2), సాయికృష్ణ 9.7, సిరిమల్లె(9.8), ఈ.నవ్య(9.8), స్రవంతి (8.8)

నర్సంపేట రూరల్ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నర్సంపేట మండలం 94.76 శాతం ఫలితాలు సాధించినట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ రత్నమాల అన్నారు. మండలంలోని గురిజాల జెడ్పీఎస్ఎస్ విద్యార్థి సాయికృష్ణ 9.7 జీపీఏ, కమ్మపల్లి జెడ్పీఎస్ఎస్ విద్యార్థి సాత్విక 9.7, ఇటుకాలపల్లి జెడ్పీఎస్ఎస్ విద్యార్థి అక్షయ్ 9.7, తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన నందిని, అప్పనలు 9.7 జీపీఏ సాధించారు.

**10/10 సాధించిన విద్యార్థులు..**

నర్సంపేట పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌కు చెందిన ఐదుగురు, అక్షర హైస్కూల్‌కు చెందిన ముగ్గురు, విజ్‌డమ్, గీతాంజలి డీజీ పాఠశాలకు చెందిన ఒక్కో విద్యార్థి 10/10 జీపీఏ సాధించారు.

**రాయపర్తిలో..**

రాయపర్తి : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటినట్లు ఎంఈఓ నోముల రంగయ్య తెలిపారు. మండలకేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని జి.నవ్యశ్రీ 9.7 జీపీఏ, సీహెచ్ తేజశ్విని, టి.ప్రణీతలు 9.5 జీపీఏ సాధించారు.పెర్కవేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొండ హాసిని 9.5 జీపీఏ, తిర్మలాయపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన టి.దివ్య 9.2 జీపీఏ సాధించారు.

**వర్ధన్నపేటలో..**

వర్ధన్నపేట : పట్టణంలోని వుస్కోస్ స్కూల్, ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. మండలంలోని క్యాట్రాల, నల్లబెల్లి, రామవరం ప్రభుత్వ పాఠశాలల్లో, పట్టణంలోని అరబిందో ఉన్నత పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా నిలిచాయి.

**నెక్కొండలో..**

నెక్కొండ: : మండలంలోని టీఎస్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సంగని అక్షయ 9.8 జీపీఏ, అడ్డగట్ల శిరీష, సట్ల తన్మయ్‌శ్రీ, సిరం వర్షశ్రీ 9.7 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దకొర్పోల్ జెడ్పీ ఉన్నత పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. అలాగే విద్యోదయ, గౌతమి విద్యానికేతన్, కాంత్రి హైస్కూల్ చంద్రుగొండ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో అత్యధికంగా 9.8 జీపీఏ సాధించినట్లు ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. అలాగే కల్లెడ ఆర్‌డీఎఫ్ విద్యార్థులు నిమ్మల అనూష 9.8 జీపీఏ, తోటకూరి చరణ్య 9.5 జీపీఏ సాధించారు.

**ఖానాపురంలో..**

ఖానాపురం : మండలంలోని పదకొండు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ఒకే ఒక పాఠశాల మాత్రం వందశాతం ఫలితాలు సాధించింది. మోడల్‌స్కూల్‌కు చెందిన సౌమ్య 9.8, జ్యోతిబాపూలే లో అమ్ములు, శ్రీజ, రుచిత, ఖానాపురంలో యశ్వంత్‌లు 9.7 ఉత్తమ ఫలితాలు సాధించారు. ఖానాపురం పాఠశాలలో 29 మందికి 28, అశోక్‌నగర్‌లో 39 మందికి 34, బుధరావుపేటలో 29కి 25, దబ్బీర్‌పేటలో 8 మందికి 4, మంగళవారిపేటలో 10 మందికి 8, ధర్మరావుపేటలో 8కి నలుగురు, కొత్తూరులో 18 మందికి 17, మనుబోతులగడ్డలో 15 మందికి 15, కేజీబీవీలో 37కు 33, మోడల్‌స్కూల్‌లో 74 మందికి 70, జ్యోతిబాపూలేలో 78కి 77 మంది ఉత్తీర్ణత సాధించారు.

**గీసుకొండలో..**

గీసుకొండ : మండలంలోని వంచనగిరి మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎం. సుస్మిత, పి. శ్రీజ, పి.నవనీత, శివగణేశ్‌లు 9.7 జీపీఏ సాధించారు. మండలంలో 9 ప్రైవేట్ పాఠశాలకు చెందిన 208 మంది పరీక్షలు రాయగా 206 మంది (99 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

**రమాకాంత్‌కు 10 జీపీఏ**

గీసుకొండ మండలంలోని విశ్వనాథపురం సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి నేరెల్ల రమాకాంత్ 10/10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు. తమ పాఠశాలలో 70 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అతడిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

దుగ్గొండి : దుగ్గొండి జెడ్పీ ఉన్నత పాఠశాలలో కోమటి తేజస్వీ 9.5 జీపీఏ, నాచినపల్లి ఉన్నత పాఠశాలలో సూరం విఘ్నేష్‌అర్జున్ 9.5, మల్లంపల్లి పాఠశాలలో సాయిచరణ్ 9.3, లక్ష్మీపురం పాఠశాలలో గోసంగి ప్రశాంత్ 9.3, తొగర్రాయి పాఠశాలలో సందీప్ 9.2, తిమ్మంపేటలో గౌతమి 8.8, మహ్మదాపురం ఉన్నత పాఠశాలలో దేవిక 7.8 సాధించారు. కేజీబీవీ విద్యార్థిని భావన 8.7, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల గురుకుల విద్యాలయంలో విశ్వచరణి, శరణ్యలు 9.5 జీపీఏ సాధించారు. గిర్నిబావిలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థులు శివకేశవ్, రాజేష్, చరణ్, హేమంత్, విష్ణుసాయి, విఘ్నేష్, జవహర్‌కుమార్ 9.7 జీపీఏ సాధించారు. వీరిని పాఠశాల ప్రత్యేక అధికారి దేవేందర్ అభినందించారు.



ఖానాపురం : మోడల్ స్కూల్‌లో సౌమ్యను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

**నల్లబెల్లిలో..**

నల్లబెల్లి : పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనపర్చి ఉత్తమ ఫలితాలు సాధించారని ఇన్‌చార్జ్ ఎంఈఓ చదువుల సత్యనారాయణ తెలిపారు. శనిగరం, రంగాపురం పాఠశాలల్లో 100 శాతం ఫలితాలు సాధించగా.. నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో 42కు 41, మేడపల్లిలో 22కు 20, రుద్రగూడెంలో 14కు 13, నారక్కపేటలో 8కి 7, నందిగామలో 29కి 26, మూడుచెక్కలపల్లి ఆశ్రమ పాఠశాలలో 75కు 69, కేజీబీవీలో 28కి 26 మంది విద్యార్థులు ఉతీర్ణులైనట్లు వివరించారు. కాకతీయ బ్రిలియంట్ స్టార్ హైస్కూల్‌లో ఇద్దరికి 10 జీపీఏ, కారుణ్య జ్యోతి హైస్కూల్‌లో 10 జీపీఏ ముగ్గురు విద్యార్థులు సాధించినట్లు పేర్కొన్నారు.

**చెన్నారావుపేటలో..**

చెన్నారావుపేట : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఎంఈఓ రత్నమాల తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఉప్పరపల్లి హైస్కూల్‌కు చెందిన కాసాని గణేష్, అమీనాబాద్ మోడల్ స్కూల్‌కు చెందిన ఎం.అశ్విత, భరణి, సిద్దార్థ హైస్కూల్‌కు చెందిన బి.ప్రేమ్‌సింగ్, ఎం.సందీప్, బి. వర్షిత 9.7/10 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు.

### యాకయ్యకు డాక్టరేట్



రాయపర్తి : మండలంలోని జింకురాంతండాకు చెందిన గుగులోత్ స్వామి, జముకు కుమారుడు గుగులోత్ యాకయ్యకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించినట్లు బుధవారం తెలిపారు. కామర్స్ విభాగం ప్రొఫెసర్ కృష్ణకుమార్ పర్యవేక్షణలో ‘డిస్క్లోజర్ ప్రాక్టీసెస్ ఆఫ్ ఇంటెన్జిబుల్ అస్సెట్స్ ఇన్ సెలెక్ట్ ఇండియన్ ఫార్మాసిటికల్ కంపెనీస్ ఏ స్టడీ’ అనే అంశంపై విస్తృత పరిశోధన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యాకయ్య తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

### రైతులకు శిక్షణ

వరంగల్ (పర్వతగిరి): మండలంలోని ఏబీ తండా గ్రామ శివారు ఉట్టితండాలో బీసీఐ, డబ్ల్యూడబ్ల్యూఎఫ్, రీజనరేటివ్ అగ్రికల్చర్‌లో భాగంగా ‘నేల పునరుత్పత్తి వ్యవసాయం’పై బుధవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మారి, ప్రజ్వల్ సంస్థ రైతులకు శిక్షణ కార్యక్రమంలో సిటీ కంపోస్ట్ అందిస్తామని తెలిపారు. ఈసందర్భంగా ప్రజ్వల్ సంస్థ మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ.. రైతులు వేసవిలో లోతు దుక్కులు చేసే ముందు పచ్చరొట్ట పైరు, గొర్రెల మందులు, వర్మి కంపోస్టు, అంతర పంటలు, పత్తికట్టను భూమిలో కలియ దున్నేయడం, పశువుల పెంట వేసుకోవడం చేసుకోవాలన్నారు.

### నైపుణ్యాన్ని వెలికితీయడానికే సీఎం కప్

వరంగల్ (పర్వతగిరి): గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డీఆర్డీఏ పీడీ సంపత్‌రావు అన్నారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ సన్నాహక సమావేశాన్ని బుధవారం ఎంపీపీ లూనావత్ కమలపంతుల అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లూనావత్ కమలపంతులు, స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర్‌రావు, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, తహసీల్దార్ కోమి, ఎంపీడీఓ చక్రాల సంతోశ్‌కుమార్, ఎంపీఓ శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, ఏఎస్ఐ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దళారులను ఆశ్రయించి మోసపోవద్దు



సంగెం: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

సంగెం : రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఎంపీపీ కళావతి అన్నారు. బుధవారం మండలంలోని చింతలపల్లిలో సంఘమేశ్వర మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న, సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం, లోహితలో గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. సర్పంచ్‌లు నాగానేని జ్యోతి జగన్‌మోహన్‌రావు, కోడారి మోహన్, గుగులోత్ రవి, ఎంపీటీసీ బొమ్మ పావని, రాధిక, సొసైటీ చైర్మన్లు ఏపీఎం కిషన్, మహిళ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ (పర్వతగిరి): రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే మక్కలు విక్రయించుకోవాలని డీఆర్డీఓ సంపత్‌రావు సూచించారు. మండలంలోని మాల్యతండాలో సూర్యోదయ మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

## కన్న కొడుకే కడతేర్చాడు

సంగెం: కన్నతల్లిని కడతేర్చాడు ఓ ప్రబుద్ధుడు. వరంగల్ జిల్లా సంగెం మండలం వంజరపల్లి శివారులో ఇటీవల జరిగిన హత్యకు సంబంధించిన వివరాలను పర్వతగిరి సీఐ శ్రీనివాస్, సంగెం ఎస్సై ఎం.భరత్‌తో కలిసి సంగెం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం వెల్లడించారు. సంగెం మండలంలోని నల్లబెల్లి శివారు జగ్గునాయక్ తండాకు చెందిన జర్పుల శౌరి(46)కి భర్త స్వామి, ఇద్దరు కుమారులు సురేశ్, వెంకటేష్. కూలీ చేసే శౌరి వేరే వ్యక్తితో కలిసి ఉండగా.. చూసిన భర్త స్వామి 2012లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తన తండ్రి, తమ్ముడి చావుకు కారణమైన తల్లితో మాట్లాడడం మానేశాడు. 30 గుంటల భూమి పెద్ద కుమారుడు సురేశ్ వద్ద ఉండగా గత కొంత కాలంగా తనకు 10 గుంటల భూమి ఇవ్వాలని పెద్ద మనుషుల వద్ద ఆమె మూడు సార్లు పంచాయితీ పెట్టింది. ఈనెల 6న గ్రామ పెద్ద మనిషి ఇంటికి వెళ్లి తన కుమారుడి నుంచి భూమి వాటా ఇప్పించాలని కోరింది. దీంతో రంగశాయిపేటలోని తన ఇంటికి రావాలని సూచించడంతో నల్లబెల్లి గ్రామ ఆటో డ్రైవర్ రఫీతో కలిసి సురేశ్ రంగాశాయిపేటకు వెళ్లి, వరంగల్ బస్టాండ్‌లో ఉన్న తల్లిని ఆటోలో పెద్దమనిషి ఇంటికి పిలిపించాడు. అక్కడ పెద్ద మనుషులు 10 గుంటల భూమి తల్లికి ఇవ్వాలని నిర్ణయించారు. అందులో 2 గుంటలు అమ్ముకుని అప్పు కట్టగా.. మిగిలిన డబ్బులు తల్లి వద్దనే ఉంటాయని రాజీపడ్డారు. తన తల్లిని హత్య చేస్తే భూమి మొత్తం తనకే దక్కుతుందని పథకం వేసుకున్న సురేశ్ రఫీ ఆటోలో తల్లిని ఇంటికి తీసుకెళ్లాడు. మార్గమధ్యలో మద్యం తీసుకుని ముగ్గురు తాగారు. ఇంటికి వెళ్తున్న క్రమంలో మచ్చాపూర్-పల్లారుగూడ దారిలో ఆటోలో తల్లిని పడేసి మెడపై కాలువేసి తొక్కుతుండగా చూసి వద్దని ఆటో డ్రైవర్ వారించాడు. దాంతో తనకు సహకరిస్తే రూ 80వేలు ఆటో కిస్తీల కోసం ఇస్తానని సురేశ్ ఆశచూపాడు. దీంతో రఫీ ఆటోను నిర్మానుష్యంగా ఉండే వంజరపల్లి రోడ్‌కు తీసుకెళ్లగా.. సురేశ్ తన తల్లిని ఆటో నుంచి కింద పడేసి తలను రోడ్డు కేసి బాదాడు. ఇంకా చనిపోలేదని బండరాయితో తలపై మోది గుర్తు పట్టకుండా దారుణంగా హత్యచేశాడు. అనంతరం పోలీసులకు చిక్కకుండా బండరాయిని, సెల్‌ఫోన్‌ను తీసుకెళ్తూ మార్గమధ్యలో రాయిని, ఫోన్‌ను కెనాల్‌లో వేసి ఇంటికి వెళ్లి రక్తపు మరకలు అంటిన తన బట్టలను సంచిలో వేసి కారంపాడి చల్లి వ్యవసాయ బావిలో పడేశాడు. వంజరపల్లి సర్పంచ్ భర్త అనిల్ ఫిర్యాదు మేరకు గుర్తుతెలియని దుండగులు హత్య చేసినట్లు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. బుధవారం నిందితుడు సురేశ్ సంగెం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి లొంగిపోగా.. రఫీ పరారీలో ఉన్నాడు. నిందితుడు నేరం అంగీకరించడంతో విలేకరుల సమావేశంలో సురేశ్‌ను అరెస్టు చేసి హత్య వివరాలు వెల్లడించి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. సమావేశంలో ఎస్సై భరత్, సిబ్బంది ఖాసీం, చందర్, కుమారస్వామి, రాజు, శంకర్, శ్రీనివాస్, అరుణ తదితరులు పాల్గొన్నారు.





వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్

### మెరుగు పెడతానని..

బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన వైనం



వివరాలు సేకరిస్తున్న ఎస్సై మంగ

వర్ధన్నపేట : బంగారు, వెండి నగలకు మెరుగు పెట్టి మెరిసేలా చేస్తామంటూ ఓ వ్యక్తి బుధవారం వర్ధన్నపేట పట్టణంలో తిరిగి ఓ వృద్ధ మహిళ నుంచి బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన సంఘటన ఇది.. వర్ధన్నపేట రెండో ఎస్సై మంగ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బుధవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి బంగారం, వెండి ఆభరణాలకు మెరుగు పెడతామని పట్టణంలో తిరిగి కొందరి వెండి ఆభరణాలకు మెరుగు పెట్టాడు. ఫిరంగిగడ్డ ప్రాంతానికి చెందిన గుజ్జ లక్ష్మి అనే వృద్ధురాలు ఒంటరిగా ఉందని గమనించి ఆమె వద్దకు వెళ్లి బంగారు ఆభరణాలు మెరుగు పెడతానని అనడంతో తన మెడలో ఉన్న బంగారు గొలుసు, చెవి కమ్మలు ఇవ్వగా నీ ముందే మెరుగు పెట్టి ఇస్తానని చెప్పి ఓ గిన్నెలో బంగారు వస్తువులు వేసి ఓ పౌడర్‌తో కొద్దిసేపు శుభ్రం చేసి మెరిసేలా చేశాడు. ఇలా అయితే తొందరగా నల్లబడతాయని నమ్మించి ఓ పేస్ట్‌ను తీసుకుని కడిగినట్లు చేసి గిన్నెలో వేసినట్లు నమ్మించి ఓ గంట తర్వాత తీస్తే సరిపోతుందని అక్కడి నుంచి ఉడాయించాడు. తీరా గిన్నెమూత తెరిచి చూస్తే అందులో బంగారు నగలు లేకపోవడంతో లబోదిబోమంటూ తన కుమారుడికి సమాచారం అందించింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### రేపు సర్వసభ్య సమావేశం

రాయపర్తి : ఈనెల 12న(శుక్రవారం) మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గుగులోత్ కిషన్‌నాయక్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల సర్వసభ్య సమావేశానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## పాడి గేదెల యూనిట్లు మంజూరు

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గంలోని దళిత రైతులకు పాడి గేదెల యూనిట్లు మంజూరైనట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రూ.20 కోట్లతో వెయ్యి యూనిట్ల పాడిగేదెలు మంజూరైనట్లు, త్వరలోనే ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో 118 గ్రామాల్లో కనెక్టింగ్ రోడ్డు పనులు పురోగతిలో ఉన్నట్లు, మొత్తం 294గ్రామాలో, పల్లెలు, తండాల్లో రూ.350 కోట్లతో సీసీ రోడ్డు పనులు పురోగతిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గం మొత్తం సీసీ రోడ్లు, బీటీ రోడ్లు 394 పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో అక్కడక్కడా సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరుగుతోందని, దయచేసి పనుల మీద అవగాహన పెంచుకొని మాట్లాడాలని కోరారు. నియోజకవర్గంలో కొత్తగా సుమారు 150 కిలోమీటర్ల బీటీ, సీసీ రోడ్లు పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు గృహలక్ష్మి పథకంలో 4500 ఇళ్లు అందుబాటులో ఉన్నాయని, మరో 3 వేల ఇళ్లు అవసరమని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి లేఖ పంపినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

## ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



మాట్లాడుతున్న రంగనాయకులు



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

వర్ధన్నపేట: ఆయిల్‌పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకమని ప్రతీ రైతుకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన ఉండాలని రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జిల్లా టెక్నికల్ అడ్వైజర్ రంగనాయకులు, జనరల్ మేనేజర్ సతీశ్ నారాయణ అన్నారు. బుధవారం వర్ధన్నపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపీపీ అన్నమనేని అప్పారావు అధ్యక్షత వహించగా.. ఉద్యానవన శాఖ, రామచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్‌పై రైతులకు అవగాహన కల్పించారు. సమావేశంలో జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్‌రావు, రైతు సమితి మండల కన్వీనర్ అల్లమనేని మోహన్‌రావు, డివిజన్ హార్టికల్చర్ అధికారి సుస్మిత, సతీశ్, ఏఓ రాంనర్సయ్య, ఏఈఓ మౌనిక, ఎఫ్ఓ దేవరాజ్, రైతులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..**

నెక్కొండ : ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకుంటూ.. రైతులు ఆయిల్‌పామ్ తోటల సాగుపై దృష్టి సారించాలని డివిజన్ ఉద్యానవన అధికారి సుస్మిత అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యానవన శాఖ, రామ్‌చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో మండల రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె హాజరయ్యారు. సమావేశంలో టెక్నికల్ అడ్వైజర్ వైఎస్.రంగనాయకులు, రామ్‌చరణ్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు సతీశ్, నారాయణ, ఫీల్డ్ ఆఫీసర్ అఖిల్ నాయక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**ఆయిల్‌పామ్ సాగుచేసి లాభాలు గడించాలి**

నల్లబెల్లి: రైతులు ఆయిల్‌పామ్ పంటను సాగు చేస్తూ అధిక లాభాలు గడించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈసదస్సులో డివిజన్ ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు తదితరులు పాల్గొన్నారు.

### పెన్షన్లలో కోత సరికాదు

నెక్కొండ : పెన్షన్లలో కోత విధించడం సరికాదని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నెక్కొండ యూనిట్ అధ్యక్షుడు గటిక మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని అడ్వాన్స్ రూపేనా ఇన్‌కం ట్యాక్స్ పేరిట కోత విధించిందని ఆయన వాపోయారు. ఇనుగాల ఉపేందర్‌రెడ్డి, శ్రీహరి, మెట్టు నర్సింహారెడ్డి, సోమశేఖరం, కంటెం భిక్షపతి, పోగాకుల సుభద్ర పాల్గొన్నారు.

### టీచర్లు శ్రద్ధ వహించాలి

ఖానాపురం : మండలంలోని మనుబోతులగడ్డ పాఠశాల వందశాతం ఫలితాలు సాధించింది. మండల వ్యాప్తంగా 11 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా కేవలం ఒకే ఒక పాఠశాలలో వందశాతం సాధించడం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికి పూర్తిస్థాయి ఉత్తీర్ణత సాధించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో శ్రద్ధ వహిస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దుగ్గొండి : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 100శాతం ఫలితాలు సాధించాయి. మల్లంపల్లి, లక్ష్మీపురం, తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణులయ్యారు. దుగ్గొండి ఉన్నత పాఠశాలలో 93.5శాతం, నాచినపల్లిలో 9.3 శాతం, మహ్మదాపురం పాఠశాలలో అత్యల్పంగా 66.7, తొగర్రాయిలో 9.2శాతం, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో 98.7, కేజీబీవిలో88 శాతం, పూలే విద్యాలయంలో 100 శాతం ఉత్తీర్ణులయ్యారు.

## రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

వర్ధన్నపేట : రైతులకు మేలు చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి ఎదురు చూస్తున్న రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్‌వెంకటస్వామి అన్నారు. బుధవారం వర్ధన్నపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావుతో కలిసి ఆయన సందర్శించి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు.

**అఖిల పక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో**

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, ఏర్పాటు చేసిన వాటిల్లో కాంటాలు వేయక ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బుధవారం ఇల్లందలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై అఖిల పక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మండల అధ్యక్షులు రాయపురం కుమారస్వామి, ఎద్దు సత్యనారాయణ మాట్లాడారు.

**ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి**

చెన్నారావుపేట : ప్రభుత్వం మొక్కజొన్న, ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు బుధవారం సందర్శించారు. నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, బిల్ల ఇంద్రసేనారెడ్డి, తూటి రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి**

రాయపర్తి : కొనుగోలు కేంద్రంలోని ప్రతి గింజను కొంటాం అని ప్రకటించిన ప్రభుత్వం నేటి వరకు కొనుగోళ్లపై స్పష్టత లేకపోవడంతోపాటు తడిచిన ధాన్యం కారణంగా నష్టపోతున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి గుండె విజయరామారావు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను తమ బాధలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పెదగాని సోమయ్యగౌడ్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, వడ్లకొండ రవి, గద్దం నరేందర్, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్‌కుమార్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్, తాళ్ల సందీప్‌రెడ్డి, గోరెంట్ల ప్రభాకర్, మంచాల సుమన్ పాల్గొన్నారు.



మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న వివేక్ వెంకటస్వామి